vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను
వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే ఛిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 122 మంగళవారం , జూన్ 02, 2026 , పేజీలు -08 వెల : 2 /-

# ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



- ఆదివాసీల సొంతింటి కల నెరవేరుస్తున్నాం
- అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్
- నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మహా సిఎంకు తెలంగాణ అంటే చిన్నచూపు
- తుమ్మిడిహట్టి గురించి లేఖ రాస్తే స్పందనేదీ..?
- జిల్లా పర్యటనలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సిఎం రేవంత్



**ఆదిలాబాద్,జూన్ 01 :** ఆదిలాబా ద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్ ఆదివాసీల సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కాగజ్‌నగర్‌లో పర్యటించిన సీఎం.. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తండాలు, గూడేల్లో ఉండే అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడాలను కుంటున్నా. రాష్ట్రంలో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం. కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మిగతా2లో...

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## - తెలంగాణ ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,జూన్ 01 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా

మిగతా2లో...

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 01 :** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని

మిగతా2లో...

# వర్షాభావంపై రైతులకు అవగాహన

- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్ధరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమీక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 01 :** వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించా లన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదా తలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన

మిగతా2లో...



# మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

- ఇప్పటికే 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట,జూన్ 01 :** వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో

మిగతా2లో...

# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్ విషం

- హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ?
- తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా
- బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట,జూన్ 01 :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ మిగతా2లో...



# సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు జడ్జిలు

## - కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల

**న్యూఢిల్లీ,జూన్ 01 :** సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది వి మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ మిగతా2లో...

# ఆంధ్రా ప్రజలతో ఎప్పడూ పేచీ లేదు

- పేచీ కేవలం అక్కడి నాయకులతోనే...
- ఇక్కడ వేలు పెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం
- పవన్ కళ్యాణ్‌కు టిఆర్‌ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక



**హైదరాబాద్,జూన్ 01 :** ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో మిగతా2లో...

# ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ వేదిక నుంచే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. కాళేశ్వరంలో పెట్టిన రూ. లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాను. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. తెలంగాణ సీఎం అంటే మహారాష్ట్ర సీఎంకు ఎందుకుంత చిన్నచూపు అని అన్నారు. సమస్య పరిష్కరించడానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని మరోమారు డిమాండ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం తెలంగాణలోని 7 గ్రామాలను ఏపీలో కలపలేదా? తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు కలిగే నష్టాన్ని భరిస్తాం. మహారాష్ట్ర నుంచి 2వేల ఎకరాలు మాత్రమే అడుగుతున్నాం అని అన్నారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇండ్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కొమురం భీం జిల్లాలో పర్యటించిన సీఎం.. కోలామ్ ఆదివాసీ బిడ్డల ఇందిరమ్మ గృహప్రవేశాలు చేయించారు. కొత్తగూడలో 25 ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాల సందర్భంగా.. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్ల గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. కోలామ్ ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన విషయం తెలిసిందే. గృహ ప్రవేశం సందర్భంగా కొత్త ఇందిరమ్మ ఇంట్లో ఆదివాసీలతో కలిసి ఇప్పపువ్వు లడ్డు తిన్నారు సీఎం. గృహ ప్రవేశం సందర్భంగా ఆడబిడ్డలకు పట్టు బట్టలు అందించారు.. ఈ సందర్భంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ.112.14 కోట్లతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. చింతల మానేపల్లిలో 132/3 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 18 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున మొదటి విడత 4 లక్షల 50 వేల ఇండ్లు ఇచ్చాం అని సిఎం అన్నారు. ఆ లెక్కన ఇస్తే గూడేలలో ఉన్న ఆదివాసీలకు అందరికీ ఇవ్వలేమనే అభ్యర్థన వచ్చిందని, అందుకే ఆదివాసీ ప్రాంతానికి, గూడేలలో ఉన్న ఆదివాసీలు నివసించే ప్రాంతంలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఇచ్చిన 4 లక్షల 500 ఇండ్లు కాకుండా.. గూడేలకు ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మళ్లీ కొత్త సంకల్పం తీసుకుంటున్నాం. రాష్ట్రం మొత్తం లో ప్రారంభించే ఇండ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మళ్లీ అదనంగా రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రాంతంనుంచే శ్రీకారం చుడుతున్నాం అన్నారు. లక్షల 50 వేల ఇండ్లకు అదనంగా రెండో విడతలో మరో రెండు లక్షల ఇండ్లు ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఆదివాసీ గూడేలలో గుడెసెల్లో ఉన్నోళ్లకు, లంబాడీ తండాల్లో ఉన్న గుడిసెల్లో ఉన్న వాళ్లకే ఇండ్లు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 62లక్షల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశాం. మొత్తం 75లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటాం. జూన్ 15 నాటికి ఈ కొనుగోళ్లు పూర్తవుతాయి. మేం సేకరించిన వడ్లు, మక్కలు, జొన్నలను కేంద్రం కొనాలి. దీనికి కిషన్‌రెడ్డి సహకారం అందించాలి. వడ్లు కొనకపోతే జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధం చేస్తాం అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న కేసీఆర్ వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక అవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య యుతంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలనలో తీవ్ర వివక్షకు గురై, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను స్వయం పాలనలో ఒక దిక్సూచిలా మార్చుకున్నామని, 'పరిపాలన చేతగాదు' అని విమర్శించిన నోళ్లు మూతపడేలా ప్రగతి పాలనను అందించామని గులాబీ అధినేత గుర్తు చేశారు. నూతన రాష్ట్రంగా ఏర్పాటైన పదేండ్ల కాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని కేసీఆర్ వివరించారు.సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య వైద్యం తదితర సంక్షేమ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ఎడారిలా మారిన తెలంగాణను.. నేడు కోటి ఎకరాల మాగాణంగా మార్చి, అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఘనత నాటి పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు. ప్రగతికి చిరునామాగా మారిన తెలంగాణ అస్తిత్వం తిరిగి మరోసారి ప్రమాదంలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సమాజాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ హెచ్చరించారు. ప్రతీప శక్తుల నుండి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని కేసీఆర్ సూచించారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రక్షణ కవచంగా నిలుస్తుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. స్వరాష్ట్ర సాధనలోనూ, ఆ తర్వాతి పదేండ్ల పునర్నిర్మాణంలోనూ చూపిన స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలనీ కోరిన ఆయన.. అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత గుణాత్మకంగా పెరిగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకోవాలనీ సూచించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, వారిలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందని కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణ రైతన్న సంక్షేమం వ్యవసాయాభివృద్ధి నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించకూడదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం నిరంతరం ప్రగతి పథంలో దూసుకుపోవాలని, పచ్చని పాడి పంటలతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆకాంక్షించారు. ల్గ÷తాంగం, శ్రమజీవులు, సబ్బండ వర్గాలు, సకల జనుల జీవితాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు కేసీఆర్ పేర్కొన్నారు.

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# వర్షాభావంపై రైతులకు అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

# సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు జడ్జిలు

(మొదటి పేజీ తరువాయి)

షీల్ నాగు,ప్రస్తుత మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ , జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది.

న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరున్‌జైట్లీ, అంద్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య 2కు చేరినట్లయింది.

# మద్దతు ధరకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. యాసంగిలో మొత్తం భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు పక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్ విషం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో పవన్ కళ్యాణ్‌కు లోపాయికారీ ఒప్పం దం ఉందని విమర్శించారు. తెలంగాణ ప్రజలపై గతంలో చేసిన వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యక్తి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. 'తెలంగాణ కళ్ల దృష్టి పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతాయని చెప్పిన పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యానించారు. అలాగే నవనిర్మాణ సభను గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో కాకుండా హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నాయకత్వాన్ని మెప్పించడానికే తెలంగాణలో సభలు పెడుతున్నారా అని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు పవన్ కళ్యాణ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని, అక్కడి సమస్యలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై పోరాడకుండా తెలంగాణలో రాజకీయాలు చేయడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణపై వ్యతిరేక భావజాలంతో వ్యవహరించిన పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు.

# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

అనేక పోరాటాలు చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు.టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# ఉద్యోగుల పదవీ విరమణ 62 ఏళ్లకు పెంపు

## - దస్త్రంపై సంతకం చేసిన సిఎం చంద్రబాబు




**అమరావతి,జూన్ 01:** రాష్ట్రంలో15 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల, సొసైటీ పాఠశాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు రంగం సిద్ధమైంది. అందుకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. త్వరలోనే క్యాబినెట్‌కు పంపే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వేలాది మంది ఉద్యోగులకి ఊరట లభించిందని ఆయా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు అధికారులకు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

# మరిపెడ మున్సిపల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

- విజయనంద్ కు వీడ్కోలు పలికి, సన్మానించారు
- నూతనంగా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కంచర్ల నరేష్ రెడ్డి



**వార్త ప్రతిక :-మరిపెడ :**మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కమిషనర్ గా కంచర్ల నరేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ రామడుగు విజయనంద్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా పదోన్నతపై వెళుతుండగా, భువనగిరి మున్సిపల్ లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న కే నరేష్ రెడ్డి, మరిపెడ కమిషనర్ గా వచ్చారు. కాగా మున్సిపల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయనంద్ కు వీడ్కోలు పలికి, సన్మానించారు, ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించిన నరేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎటపాకలో పింఛన్లు పంపిణీ

**– టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత**



**ఎటపాక, జూన్ 1, వార్త పత్రిక:**ఎటపాక మండల పరిధిలో గన్నవరం గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు స్వయంగా పింఛన్ అందజేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా టీడీపీ ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని చెప్పారు. గ్రామ ప్రజల సంక్షేమమే తమ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులు పింఛన్లు అందుకున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# గౌరీదేవిపేటలో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

- ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చొరవతో
- రంప ఎమ్మెల్యే శిరీషదేవి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు
- కృతజ్ఞతలు తెలిపిన గౌరీదేవిపేట గ్రామస్తులు



**ఎటపాక , జూన్ 1, వార్త పత్రిక:** మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామంలో నెలకొన్న విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు సోమవారం నాడు పరిష్కారం లభించింది. విద్యుత్తు లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల సమస్యను గుర్తించిన ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడటంతో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. దాంతో గౌరీదేవిపేట గ్రామస్తుల లో వోల్టేజ్ సమస్య తీరిందని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు అన్నారు. ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళటమే సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావుకు , ఎటపాక మండల విద్యుత్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము , మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు , ఉపసర్పంచ్ నరసింహారావు , తెలుగుదేశం నాయకులు చంద్రు రాజా , ముక్కెర భద్రరావు , ఎస్కే రఫీ ,
దారోగా రామారావు , మల్లెల లక్ష్మణరావు , గొడుగు హరినాథ్ , గొల్లపల్లి నారాయణ , కాసర్ల మల్లేశ్వరరావు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీరామ తాపీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**చండూర్ వార్త పత్రిక జూన్ 1 :** చండూరు మున్సిపాలిటీలో శ్రీరామ తాపీ కార్మిక సంఘం నూతన కమిటీ సోమవారం సంఘం సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం అధ్యక్షులు కొలుగూరి రాంగోపాల్, ఉపాధ్యక్షుడిగా నేర్లకంటి కేశవులు,ప్రధాన కార్యదర్శి కల్లెట్ల శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా పెండ్యాల నాగరాజు, కార్యదర్శి గంట యాదయ్య, కోశాధికారి కల్లెట్ల శ్రీను, గౌరవాధ్యక్షునిగా కల్లెట్ల పుల్లయ్య, సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్మిక సంఘం అధ్యక్షునిగా గత ఎనిమిది సంవత్సరాల నుండి ఏకగ్రీవంగా కొలుగూరి రాంగోపాల్, ఎన్నుకోవడం హర్షనీయం అలాగే నూతన అధ్యక్షులు రాంగోపాల్ శ్రీరామ తాపీ కార్మిక సంఘానికి ఎల్లవేళలా ముందుండి కార్మికుల గురించి ఎలాంటి ఇబ్బందులు జరిగిన ముందుండి అన్ని విధాలుగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తారని అన్నారు కమిటీ అయిన పిదప కార్మికులందరూ కమిటీకి శుభాకాంక్షలు హర్షం వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి జిల్లా కలెక్టర్ అంకిత్

**వార్తాపత్రిక: భద్రాది కొత్తగూడెం బ్యూరో (మూర్తి) :**ప్రజాపాలన–-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు . ప్రజాపాలన–-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.
జూన్ 1 నుండి 12 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేలా ఉండాలని, ప్రతి గ్రామం, విద్యాసంస్థలు , ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని







సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన–-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 55 లక్షల మొక్కల నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని ఆ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 శాతానికి పైగా అటవీ విస్తీర్ణం ఉందని, అన్ని శాఖల సమన్వయంతో గత రెండు సంవత్సరాలుగా ఒక్క ఎకరం పోడు భూమి కూడా నరికివేయకుండా సంరక్షించగలిగామని తెలిపారు. జిల్లాలో పామాయిల్, జామాయిల్, వెదురు తదితర పంటల సాగు విస్తరించడంతో జిల్లా పచ్చదనంతో కళకళలాడుతోందని, రాష్ట్రంలో పచ్చదన పరిరక్షణలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు .ఈ సందర్భంగా ప్రజాపాలన–-ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. అనంతరం అటవీ శాఖ సిబ్బంది విధుల నిర్వహణలో భద్రతకు ఉపయోగపడే సేఫ్టీ కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.
సమావేశంలో అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

- అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి
దుర్గ్యాల సుధాకర్
- సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి

**వార్తాపత్రిక: మణుగూరు బజాజ్ కొత్తగూడెం బ్యూరో (మూర్తి):** తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలని అమరులైనటువంటి కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకోవాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి బిమాజీ తెలంగాణ విద్యార్థి జేఏసీ కన్వీనర్ దుర్గ్యాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు విలేకరులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ...జూన్ రెండవ తేదీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 13 సంవత్సరాలు కావస్తున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొని అనేక కేసులు నిర్బంధాలను ఎదుర్కొనే జైలుపాలు, అనేక అరెస్టులతో ఎంతోమంది ఉద్యమకారులు ఉద్యమాలు చేశారని, అనేకమంది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులై తమ ప్రాణాలు తీసుకుని,రాష్ట్రం కోసం త్యాగం చేశారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 13 సంవత్సరాలు కావస్తున్న నేటికి అమరులైన కుటుంబాలను గుర్తించటంలోగత ప్రభుత్వం 10 సంవత్సరాల విఫలమయ్యారని నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని ఉద్యమంలో పాల్గొన్న అనేక వేల మంది నిరుద్యోగ యువత వయస్సు పెరిగి పోయి ఉద్యోగ అవకాశాలు



కోల్పోయే పరిస్థితికి చేరారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే తెలంగాణ అమరుల త్యాగాల పునాదులమీద ఏర్పడినది తెలంగాణ అని,ఉద్యమ కారులను,అమరవీరుల కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకుంటామని చెప్పి, ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని,నీరు,నిధులు, నియామకాల మీద అమలు జరిగేలా చేస్తామన్న మాటలను అమలు పరచాలని, తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కారులకోసం ,వయోపరిమితి (వయసు సడలింపు) పెంచాలని,పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారులితెలంగాణ ఉద్యమకారుల కోసం అమరవీరుల కుటుంబాల కోసం ఒక కమిటీ ప్రతిపాదన వేసింది. ఆ కమిటీ నాలుగు రకాలుగా విభజనగా ఉద్యమకారులను గుర్తిస్తామని ప్రకటన చేసిందని, ప్రభుత్వం, కమిటీ వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారు గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం కొన్ని వాగ్దానాలు చేసిందని ఆ వాగ్దానాలు అమలు చేయాలన్నారులి. లికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త పెన్షన్ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు,కూడా అమలు జరగడం లేదని, వెంటనే కొత్త పెన్షన్ విధానం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం ఎక్కువైందని. అర్హత కలిగినటువంటి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష,కార్యదర్శిలు రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, చింతల దశరథం, ఎస్వి నాయుడు, కొత్తపల్లి సీతారాములు, బోసెట్ సంపత్ ఆధర్ల రాములు, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ బకాయి బిల్లులు చెల్లించకుండా అక్రమ అరెస్టు లా

- మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గణేష్
- ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా గ్రామ పంచాయతీ బకాయి బిల్లు చెల్లించకపోగ
- అక్రమ అరెస్టులు ఎంతకాలం మాజీ జిల్లా సర్పంచ్ లా సంగం అధ్యక్షులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి

**వార్త పత్రిక షాద్ నగర్ జూన్ 01:**ఫ్యూచర్ సిటీ కీ సమీపంలో డంపింగ్ యార్డ్ అ సిద్దాపూర్ డంపింగ్ యర్డు ప్రయత్నం మానుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తాము మాజీ పి ఏ సిఎస్ చైర్మన్ విట్టల్ ఆధ్యాత్మికత తో విరాజిల్లు తున్న కొత్తూరు మండల పరిధిలో డంపింగ్ యార్డ్ హ మాజీ సర్పంచ్ గోవింద్ అశోక్



బంగారం లాంటి భూముల్లో డంపింగ్ యార్డ్ నా ఇదే నా అభివృద్ధి,అక్రమాలు అడిగితే అరెస్ట్ కేసులు తప్ప అభివృద్ధికి వుసే లేక పాయె: కొమ్ము వెంకటయ్య రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోగాల సర్పంచులని నందిగామ సీఐ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఇట్టి సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతు గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్టంలో సర్పంచ్ లు తమ శక్తివంచన లేకుండా గ్రామ అభివృద్ధికి ఎన్నోవయ్య ప్రయాసలకు పడి గ్రామాలలో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత మా సర్పంచ్ లా దేనని గత ప్రభుత్వం ఓడిపోవడంతో. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల తొమ్మిది నెలలు కావస్తున్నా ఇప్పటివరకు గ్రామపంచాయతీ బకాయి బిల్లులు చెల్లించకపోవడంతో ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తే ఇంతటి అక్రమ అరెస్టులా భయంతో మమ్మల్ని అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులని నొక్కడం ఆడంబరాలు డంపాచారాలు తప్ప ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయి బిల్లు చెల్లించి తీరాలి లేని యెడల ఈ ప్రభుత్వం పై మరో పోరాటనికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

# గిరిజన దర్బారులో చేసుకున్న ప్రతి గిరిజనుడికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించాలి

**– బిఐటీడీఏ పీవో బి. రాహుల్**

**వార్తాపత్రిక భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) :**సుదూర ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో దరఖాస్తులు చేసుకొన్న గిరిజనులకు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో వివిధ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో పోడు భూముల పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు మరియు గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు మరియు మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, ఇతర





ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించుకోవడానికి డైలీ వేజ్ వర్కర్ గా అవకాశం కల్పించడం కొరకు, గురుకుల పాఠశాలల్లో సీట్లు ఇప్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోర్లు తవ్వించుకోవడానికి అనుమతి కొరకు, గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, కొండరెడ్ల అధికారి గన్యా, ఏపీఓ పవర్ వేణు, ఏడిఎంహెచ్ఓ సైదులు, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, డి ఎం జిసిసి సమ్మయ్య, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, జేడీఎం హరికృష్ణ, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్ ఇతర శాఖల సిబ్బంది మబ్బు ప్రసాద్, నరేందర్, వెంకటేశ్వర్లు, సుప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**– మాజీ జెడ్పిటిసి కే ,వరలక్ష్మి**



**తుగ్గలి జూన్ 01 ( వార్త పత్రిక):-**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తుగ్గలి లో పండుగ వాతావరణంలో జరిగింది. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పెన్షన్లు అందించాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా, జూన్ 1వ తేదీ ఉదయాన్నే సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కే,ఈ ,శ్యాం బాబు ఆదేశాల మేరకు తుగ్గలిలో మాజీ జెడ్పిటిసి కె, వరలక్ష్మి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పెన్షన్లను అందజేశారు. ఒకటో తేదీ ఉదయాన్నే తమ చేతికి పెన్షన్ డబ్బులు అందడంతో లబ్ధిదారులలో అవధులు లేని ఆనందం వ్యక్తమైంది.?ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కె ,వరలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అద్భుతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వానికి లబ్ధిదారులు, ప్రజలు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఆమె కోరారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగుతున్న ఈ కార్యక్రమంలో రంగమ్మ,హయ్యద్ భాష, కన్నయ్య, తిమ్మప్ప, అరువ బీముడు, లక్ష్మీనారాయణ,మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా రెవెన్యూ ల్యాండ్ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 01(వార్త పత్రిక):**జిల్లా రెవెన్యూ ల్యాండ్ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో ఎన్నుకోవడం జరిగింది.
నూతనంగా ఎన్నికైన సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులు ఈ క్రింద విధంగా ఎన్నుకోబడ్డారు.అధ్యక్షులు గట్ల తేజేశ్వర్, ఉపాధ్యక్షులు బోనగాని సందీప్, గజ్జెల ఆనంద్, ప్రధాన కార్యదర్శులు ఈరెల్లి మనోహర్, బి బాలరాజు నాయక్, గౌరవ అధ్యక్షులు గుర్రం సతిరెడ్డి,నరేంద్రచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కిషోర్ పొడల, డికొండ భరత్, ప్రతినిధులు/అధికార ప్రతినిధులు మిద్దేమిది భార్గవ్,పాయం నిశాంత్, ఖజాంచీలు యార కిషన్, రేల్ల రవితేజ, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్ది బుచ్చిబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పవన్ దేవునూరి, కార్యవర్గ సభ్యులు శశాంక్, నరేష్, దిలీప్, బండి వెంకటేష్, ప్రమోద్, శ్రీను,సత్యం, రాజ్‌కుమార్, ప్రశాంత్, ప్రభాకర్, మహిళా కోఆర్డినేటర్లు అనూష, స్వప్న, రాధిక, సుజాత ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ, ములుగు జిల్లా రెవెన్యూ ల్యాండ్ లైసెన్స్ సర్వేయర్స్ సంక్షేమం, వృత్తి అభివృద్ధి మరియు సభ్యుల హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో అసోసియేషన్ మరింత పురోగతి సాధించాలని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కస్తూర్భా గాంధీ పాఠశాలల లను జిల్లా పరిధిలో బదిలీలు చేయాలి

- **ఉద్యోగుల పట్ల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ హెడ్ మాస్టర్ ఏకపక్ష వైఖరి తగదు**
- **కల్వకుర్తి అధ్యక్షునిపై చర్యలు తీసుకోవాలనీ కార్యాలయ గారికి పిర్యాదు**



**నాగర్ కర్నూల్:** జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో విద్యాశాఖాధికారి రమేష్ గారికి, ఇూూ కార్యాలయంూూూ గారికి వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. ఇ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) నాగర్ కర్నూల్ పార్లమెంట్ జోన్ ఇంచార్జ్ పృథ్వీరాజ్, బహుజన విద్యార్థి సమాఖ్య (బిఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబా, రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణులు మాట్లాడారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలలను జిల్లా పరిధిలో బదిలీలు చేపట్టాలని కోరారు. ఎందుకంటే లు ఒకే దగ్గర 10సం.రాలకు పైబడి పనిచేయడం వలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ూూ లందరిని స్థానచలనం చేయాలనీ జిల్లా ఐజుూ గారిని కోరడమైనది. తిమ్మాజిపేట్ ూూ గారిపై అనేక ఆరోపణలు ఉన్నాయని, అయినా ఆ గారు ఇద్దరూ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం విచిత్రంగా ఉందన్నారు. అక్రమ షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని కోరారు. అట్లాగే విద్యాసంస్థల్లో విద్యార్థినీల రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.(కోడేర్ కస్తూర్బా గాంధీ పాఠశాల – వెల్దండ ూు వెల్ఫేర్ హాస్టల్ లో జరిగిన సంఘటనల ఆధారంగా) అన్ని సంక్షేమ శాఖల ప్రభుత్వ హాస్టళ్ళు, అన్ని సంక్షేమ శాఖల గురుకులాలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ లు జరగకుండా ముందస్తు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని సంక్షేమ శాఖల ప్రభుత్వ హాస్టళ్ళు, అన్ని సంక్షేమ శాఖల గురుకులాలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల జిల్లా అధికారులతో మరియు గారితో – జిల్లా కలెక్టర్ గారి ముందస్తు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకునే విధంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలనీ కోరారు. ప్రయివేట్ విద్యా సంస్థల్లో విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం అమలుకై పోరాటం. ప్రయివేట్ పాఠశాలల్లో యూనిఫామ్స్, బుక్స్ తదితర వస్తువులు అమ్మకం – కొనుగోలులాంటివి నిషేధించాలన్నారు. అట్లాగే ఊర్కొండ మండలంలోనీ ఇప్పపాడు (గతంలో మాదారం) గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఒక పంచాయతీ కార్యదర్శి గారు, అధ్యక్షునీ హోదాలో అధికారం చెలాయిస్తూ ఒకరికి తెలియకుండా మరొకరితో 1,00,000/-లు షాప్ లకు అడ్వాన్స్ లుగా తీసుకుంటూ – అమాయకులైన నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజావాణిలో జిల్లా కార్యాలయ అధికారి గారికి విన్నవించడం జరిగింది. ప్రభుత్వాలు సద్దుదేశంతో భూములు కేటాయిస్తే, అట్టి భూముల్లో కమర్షియల్ భవనాలు కట్టి, ఎలాంటి అగ్రిమెంట్లు రాయకుండా లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని విమర్శించారు. తక్షణమే కల్వకుర్తి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు. అట్లాగే నాగర్ కర్నూల్ పట్టణంలో గల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ హెడ్ మాస్టర్, అదే పాఠశాలలో గా పనిచేస్తున్న రామన్ గౌడ్ గారి పట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరించడం సమంజసం కాదన్నారు. స్వయంగా హెడ్ మాస్టర్ గారే పనిచేస్తున్న సిబ్బంది పట్ల హిందూ – ముస్లిం – క్రిస్టియన్ బేదాభిప్రాయాలు చూపడం ఏంటని మండిపడ్డారు. బుధవారం వరకూ సమస్య పరిష్కారం అవ్వకపోతే, బుధవారం రోజు స్కూల్ దగ్గర ధర్నా చేపడుతామనీ హెచ్చరించారు. ఇ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ లు మిద్దె మహేష్, సి. కళ్యాణ్ లు, నాయకులు జిల్లా ఈసీ మెంబర్ దాస్, ఎన్. శ్రీకాంత్, జన్ను ఆంజనేయులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ నిర్మాణానికి భూములను కేటాయిస్తే...

- **నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూముల్లో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది...**
- **ఇదే నా మార్పు అంటే ఇదేనా ప్రజాపాలన అంటే..**
- **సిద్ధాపూర్ భూముల్లో చెత్త డంప్ యాడ్ నిర్మాణ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం**
- **ఇక్కడి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతించలేరు**
- **చెత్త డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిర్వహించిన చలో కలెక్టరేట్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**
- **సిద్ధాపూర్ గ్రామంలో చేపట్టిన పాదయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**
- **చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించిన సబితా ఇంద్రారెడ్డి**




వార్త పత్రిక షాద్ నగర్ జూన్01:కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తలపెట్టిన చెత్త డంపింగ్ యార్డ్ నిర్మాణ నిర్ణయం పై స్థానిక ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం అవుతాయని బాధిత గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగానే చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని తలపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై సిద్దాపూర్ గ్రామంలో గులాబీ శ్రేణులు తలపెట్టిన పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛమైన వాతావరణము ఉంటుందని, ఈ ప్రాంతానికి ఉపాధి వనరులను చూపాలే తప్పా, రోగాలను సృష్టించే చెత్త డంపింగ్ యార్డ్ ను తీసుకురావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి కేటాయించిన ఈ భూముల్లో చెత్త డంపు యార్డ్ ను ఎలా ఏర్పాటు చేస్తారని మండిపడ్డారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధి కోసం, ఈ ప్రాంత యువత కోసం ప్రభుత్వ సిద్దాపూర్ భూముల్లో ఐటీ టవర్లను ఏర్పాటు చేయడంతో పాటు, టమాటో ప్రాసెసింగ్ యూనిట్ ను నెలకొల్పేందుకు నిర్ణయం తీసుకుంటే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విరుద్ధంగా విలువైన భూముల్లో చెత్త డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం దేనికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు అంటే ఇదేనా, ప్రజా పాలన అంటే ఇదేనా, పచ్చని పల్లెలను మురికి కుపంగా మారుస్తారా? రోగాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుపుతారా ? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, ప్రజల పక్షాన పోరాటం చేస్తూ పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. ప్రాంత ప్రజల అవసరాల కోసం, యువత ఉపాధి కోసం ఐటీ టవర్లతోపాటు, కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఏ నిర్ణయాన్ని కూడా స్వీకరించేది లేదని, ప్రజల పక్షాన పోరాట, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వేలాది మంది కార్యకర్తలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చెత్త డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, రవీందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సి ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మాజీ జడ్పీటీసీ శ్రీలత, మాజీ మున్సిపల్ చైర్మన్లు నరేందర్, లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షులు మెండే కృష్ణ, పద్మా రెడ్డి, మురళీధర్ రెడ్డి, కోస్గి శ్రీనివాస్, హాఫీజ్, లక్ష్మణ్ నాయక్, సిద్దాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తులసమ్మ బాలయ్య, మహిళ నాయకురాలు రాజ్యలక్ష్మి, నాయకులు మిట్టు నాయక్, జగన్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్, పెంటనోళ్ళ యాదగిరి, లక్ష్మీ నరసింహా రెడ్డి, నరసింహా రెడ్డి, విఠల్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, రాములు, వెంకట్ నారాయణ రెడ్డి, స్థానిక సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం చేయూత

**– సికిల్ సెల్ బాధితునికి రూ.10 వేల ఫించన్ అందజేత**
**– వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చేతుల మీదుగా**



**ఎటపాక , జూన్ 1, వార్త పత్రిక:** దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా చేయూత అందిస్తుందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పేర్కొన్నారు. సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో భాధపడుతున్న గౌరిదేవిపేట గ్రామానికి చెందిన దారా సూరిబాబుకు వైద్య సహాయం ఆర్థికంగా పెనుభారంగా మారడంతో కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా ఫించన్ మంజూరు కాగా సోమవారం వ్యాధిగ్రస్తునికి రూ.10 వేలు ఫించన్ ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా బాసటగా నిలుస్తుందని అన్నారు. పేదల పక్షపాతి , మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని , రాష్ట్రంలో సంక్షేమం , అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది , స్థానికులు , తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన గీతా కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి



**చండూరు వార్త పత్రిక జూన్ 1 :**అర్హులైన గీతా కార్మికులందరికీ పెన్షన్ అందించాలని కల్లుగీత కార్మిక సంఘం చండూరు మండల అధ్యక్షులు తాందారి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మొగుదాల వెంకటేశం గౌడ్ సోమవారం నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి నూతన పెన్షన్ కోసం గీత కార్మికులు 55 సంవత్సరాలు నిండిన కార్మికులు కొత్త పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు అని పెన్షన్ ఇవ్వడంలో గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఇప్పటికైనా అర్హులను గుర్తించి గీత కార్మికులకు పెన్షన్ ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి అంగవైకల్యానికి గురైన వారు, మృతి చెందిన వారికి ఎలాంటి బీమా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు జరిగిన కుటుంబాల వారు వీధిన పడే అవకాశం ఉందని గుర్తు చేశాడు.గీత కార్మికులకు ప్రభుత్వం 10 లక్షల రూపాయల భీమ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ యొక్క హామీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ**





**చౌటుప్పల్,జూన్ 01,(వార్త పత్రిక ప్రతినిధి సృజన్ భరద్వాజ్);**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి నిత్యావసర వస్తువులు, దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని రాజగోపాల్ రెడ్డి సేవలను కొనియాడారు. సమాజ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గౌరవం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు అధికారులు, స్థానిక నాయకులు, మహిళా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు."ఫ్లెక్సీలు, హంగులు కాదు... సేవా కార్యక్రమాలే నిజమైన జన్మదిన వేడుకలు" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకున్నారు

# జనహృదయనేత జన్మదిన సందర్భంగా అమ్మ నాన్న అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం





**చౌటుప్పల్,జూన్ 01,(వార్త పత్రిక ప్రతినిధి సృజన్ భరద్వాజ్);**ప్రియతమా నాయకులు మునుగోడు ముద్దుబిడ్డ గౌరవనీయులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మానాన్న అనాథాశ్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి 600 మంది అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ చెనగోని అంజయ్య గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు,మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు మరియు సర్పంచులు జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**వార్త పత్రిక షాద్ నగర్ జూన్01:**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2, 2026 మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకలాన్‌లో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సోమవారం పరిశీలించారు.
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలి. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఏర్పాటును ముందుగానే పరిశీలించి పూర్తి చేయాలి" అని అన్నారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## జనగణన--2027 తొలి దశ ఇంటి జాబితా, గృహ గణన ప్రక్రియను వేగవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**వార్త పత్రిక షాద్ నగర్ జూన్01:**భారత ప్రభుత్వం చేపడుతున్న జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న తొలి దశ ఇంటి జాబితా మరియు గృహ గణన ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జనగణన కార్యక్రమ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, జిల్లాలో జరుగుతున్న గృహ గణన పనులపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది వంటిది. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ప్రతి గృహాన్ని సందర్శించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలి. ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారం పూర్తిస్థాయిలో సేకరించడంతో పాటు ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వహించాలి" అని సూచించారు.అలాగే, "గణన ప్రక్రియలో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలి. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి సర్వేను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి" అని ఆదేశించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో గృహ గణన ప్రక్రియను మరింత వేగవంతం చేసి, వందకు వంద శాతం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారుజిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా.

# ప్రజావాణికి 129 ఫిర్యాదులు స్వీకరణ

**– ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించ**

**– జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు**



**వార్త పత్రిక షాద్ నగర్ జూన్01:**సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (129) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు చెందిన (28) దరఖాస్తులు, ఇతర శాఖలకు చెందిన (101) దరఖాస్తులు, మొత్తం (129 ) దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జూన్ 2 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న "పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ అవగాహన వారోత్సవాలను" విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక సమర్థవంతమైన వేదిక. ప్రజల వినతులపై అధికారులు స్పందనాత్మకంగా వ్యవహరించి త్వరితగతిన పరిష్కారం చూపాలి. అదే విధంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబధాల అధికారి రంగారెడ్డి జిల్లా.

## ఆర్థరైజ్డ్ సిడి లైసెన్స్ ఉన్న వాళ్ళ దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవలెను

**– తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు**



**తుగ్గలి జూన్ 01( వార్త పత్రిక ):**–తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ రైతు సోదరులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలి. నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించాలి లైసెన్స్ ఉన్న డీలర్లు అధీకృత ఆర్థరైజ్డ్ సిడి విత్తన విక్రయ లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.బిల్లు తప్పనిసరి కొనుగోలు చేసిన ప్రతి సరుకుకు డీలర్ నుండి సరైన రసీదు (బిల్లు) తీసుకోవాలి. దానిపై విత్తనాల బ్యాచ్ నెంబర్, గడువు తేదీ మరియు లాట్ నెంబర్ స్పష్టంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి.ట్యాగ్స్ పరిశీలన విత్తన సంచులపై గల ట్యాగ్స్ లేదా లేబుల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి. విత్తనాల కొనుగోలులో ఏవైనా మోసాలు లేదా సమస్యలు ఎదురైతే, వ్యవసాయ శాఖ అధికారులను లేదా సమీప రైతు భరోసా కేంద్రాన్ని (ఆర్ బి కే )సంప్రదించాలి.వ్యవసాయానికి సంబంధించిన మరి న్ని వివరాలు మరియు మార్గదర్శకాల కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అధికారిక వెబ్సైట్ ను సందర్శించవచ్చు అని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు పేర్కొన్నారు.

# మేడారంఅడవిలోకలుషిత భూతం,,,!!

- పేరుకపోయిన పారిశుద్యంతొ భక్తులు అవస్థలు,దుర్వాసన, కుప్పలు,వందలమందిభక్తులు అడవి లొ వంటావార్పు,,
- ఆ పనులు చేపట్టేది తేల్చుకో వలసింది ఆ రెండుశాఖలె,,భక్తుల ప్రాణాలతొ ఆధికారు లు చెలగాటం



**ములుగు జిల్లాక్రైంప్రతినిదిజూన్ 01:** మేడారం లొ పారిశుద్యం లేకుండా స్వచ్చత పాటించా లని లక్షంగ కలెక్టర్ ఆదేశాలుఉన్నాయి కాని వాటిని తుంగలొ తొక్కి పారిశుద్యాన్ని తొలగించకుండా వదిలేస్తున్నారు మేడారం అడవులు పారిశు ద్యంతొ కూరుకుపోతున్నాయి ఆర్టిసివైజంక్షన్ నుంచిమొదలు కుని శివరాంసాగర్ చెరువుదాక చెట్లకింద ప్లాస్టిక్ కవర్లు,చె త్త,చెదారం, ప్లాస్టిక్ గ్లాసులు, మేకలు,కోల్లవ్యర్థాలు భక్తులు పడవేస్తు న్నరు, ఈచెరువు మూలనుంచి తాడ్వాయి వెళ్లెం రోడ్డుకుఇరువైపుల చెట్లకింద పారిశుద్యం కుప్పలు, కుప్పలుగా పడిఉంటుంది తొలగించక పోవడం, మరుస టిరోజు వచ్చిన భక్తులు కూడ ఆ చెత్తలోనె వంటా వార్పు చేసుకుం టున్నారు, ఎంత దారుణంగా ఉందొ ఆ ఏరియాను సందర్సించితె అధికారులకు తెలుస్తుంది,కార్బన్ డై ఆక్సైడ్ ను తీసుకు ని మానవులకు కావలసిన (ప్రాణవాయువు) ఆక్సీజన్ ను ఇస్తున్న చెట్లను కలుషిత మయంగా మారుస్తున్నారు లిఅధికారులనిర్లక్షం,,భక్తులకు శాపం,,!!అధికారుల నిర్లక్షం మూలంగా దైవదర్సనానికి వచ్చిన భక్తుల కు శాపంగా మారిందిచెట్లకింద చల్లగ ఉంటుందని,బావించి వాహనాలను నిలుపుకుంటు వంటా,వార్పుచేసుకునిబొజ నా లను చేసివెల్తున్నారు ముందురోజునవచ్చిన భక్తులు వదిలిన వ్యర్థాలను అధికారులు కూలీలనుపెట్టి తొలగించడంలేదుపారిశుద్యం కుప్పలుగ పేరుక పోతుంది దుర్వాసన వెదజల్లుతుంది భక్తులువిశ్రాంతికోసం చెట్లకిందనె ఆగుతున్నారు చల్లనిగాలి కాదుకధా కలుషితం వెదజల్లు తుంది భక్తుల ఆరోగ్యం పాడ యెవిధంగా అడవిప్రాంతం మారింది ఆ పారిశుద్యం తొలగించెబాద్యతను ఆ రెండు శాఖలు విస్మరించాయనె విమ ర్శలు వస్తున్నవి అడవులను కాపాడుకోవలసిన అధికారుల నిర్లక్షం అద్దంపడుతుంది, అటు గ్రామపంచాయితీ అధికారులైన పట్టించుకోని చెట్లకింద పేరుకుపోయిన పారిశుద్యా న్ని తొలగించె పనులు చేపట్ట వలసి ఉంది,భక్తుల ఆరొగ్యంపాడవ తుంది కలుషితంతొఅడవులు కూడ జీవవైవిద్యం కనుమర గవ తుందనె విమర్సలు వస్తున్నాయి,నిధులన్ని ఏం చేస్తున్నట్లొ,,?పారిశుద్యం తొలగించి మేడారాన్ని పరిసర ప్రాంతాల ను అడవులను శుభ్రంగ ఉంచాలని ఆదేశాలున్నాయి అందుకు కావలసిన నిధులను ఇటు గ్రామపంచా యితికి,

## గుర్తు పట్టండి ఆ కుటుంబం కన్నీళ్ళు తుడవండి మేడారంలో అనుమానాస్పద మృతి



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :**తాడ్వాయి మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారం ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలో ఆదివారం 30–35 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న నార్లాపూర్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉండటంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, విష ప్రయోగం, గుండెపోటు లేదా ఇతర కారణాలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుడిని గుర్తించేందుకు పోలీసులు ఫొటోలు విడుదల చేశారు. 'ఫొటోలో ఉన్న వ్యక్తి వివరాలు తెలిసిన వారు వెంటనే మాకు సమాచారం ఇవ్వాలి' అని నార్లాపూర్ ఎస్ఐ కమలాకర్ విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చేందుకు ఎస్ఐ 8712670131, పోలీస్ స్టేషన్ 8712670132 నంబర్లను సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ఎస్సెస్సీ పరీక్షల్లో 552 మార్కులు సాధించిన గిరిజన విద్యార్థిని కొమరం హర్షిణిని అభినందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**వార్తాపత్రిక: మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి):** మణుగూరు, జూన్ 1: పీఎం శ్రీ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, తాడ్వాయి (ములుగు జిల్లా)లో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 552 మార్కులు సాధించిన విద్యార్థిని కొమరం హర్షిణిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పొట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లాపురం గ్రామానికి చెందిన కొమరం నరసింహారావు--స్వప్న దంపతుల కుమార్తె అయిన హర్షిణి, తన కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా కష్టపడి చదివితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలరని అన్నారు. హర్షిణి సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు.
విద్యార్థులు లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.హర్షిణి తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కుమార్తె సాధించిన విజయానికి ఆశీస్సులు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పొట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, మాజీ సర్పంచ్ తొలేం కల్యాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొలేం కృష్ణ, మలకం విశ్వనాథం, జాతి ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## చివరి వరకు చురుకుదనమే జీవన విధానం..

**– యాకుబ్ అలీ మృతితో డోర్నకల్‌లో విషాద ఛాయలు..**

**– కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయిన వేళ కన్నీటి నివాళులు..**



**డోర్నకల్ జూన్ 1 (వార్త పత్రిక ) :**డోర్నకల్ పట్టణానికి చెందిన రిటైర్డ్ రైల్వే డ్రైవర్, ఈనాడు సీనియర్ విలేకరి మదర్ ఖాన్ తండ్రి యాకుబ్ అలీ (85) హార్ట్ ఎటాక్‌తో హఠాన్మరణం చెందారు. వృద్ధాప్యంలోనూ ప్రతిరోజూ సైకిల్ తొక్కుతూ తన పనులు తానే చేసుకునే ఆయన చురుకుదనానికి అందరూ ప్రశంసలు కురిపించేవారు. కుమారులు బయటకు వెళ్లిన ప్రతిసారి వారి క్షేమాన్ని తెలుసుకుంటూ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారని కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. కడుపునొప్పి కారణంగా స్వయంగా నడుచుకుంటూ ఆస్పత్రికి వెళ్లిన ఆయన అక్కడే అకస్మాత్తుగా మృతి చెందారు. ఇంత చురుకైన వ్యక్తి మరణించడాన్ని బజారువాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన భౌతికకాయానికి టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చిత్తూనూరి శ్రీనివాస్, తాళ్లూరి గంగాధర్, సాక్షి ప్రభాకర్, వంకాయలపాటి రామారావు, నజీర్, రావూరి ప్రశాంత్, గవినియాకేష్ తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# జూలై నెలాఖరులోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**వార్తాపత్రిక భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) :**మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూన్ నాటికి పూర్తికావాల్సిన పనులు ఇప్పటికీ ఎందుకు పూర్తికాలేదని అధికారులను ప్రశ్నించారు. పనుల ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, జూలై నెలాఖరులోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పినపాక నియోజకవర్గ రైతులే సీతారామ ఎత్తిపోతల పథకం కోసం తొలుత భూములు అందించారని గుర్తుచేసిన మంత్రి, ఈ ప్రాజెక్టు ద్వారా మొదటగా పినపాక నియోజకవర్గ రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సాగునీటి వసతుల కల్పన ద్వారా వ్యవసాయాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఇప్పటివరకు రూ.10 వేల కోట్లు వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలంటే ఇంకా రూ.9 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చొరవతో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణ పనుల కోసం ఇప్పటికే రూ.4 వేల కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం, భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తే వచ్చే ఏడాది నాటికి పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు . ఖమ్మం జిల్లాకు చెందిన సుమారు ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టు అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తయితే 38 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం అందుబాటులోకి వచ్చి, ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని విస్తారమైన ఆయకట్టుకు సాగునీరు అందించగలమని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువను ప్రారంభ స్థానం నుంచి చివరి వరకు పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. కాలువల్లో ఎక్కడైనా మట్టి పేరుకుపోయిన ప్రాంతాలు, జారిన గట్లు లేదా ఇతర అవరోధాలు ఉంటే వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో నీటి విడుదలకు ముందే కాలువలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా నిర్వహణ పనులను వేగవంతం చేయాలని, రైతులకు సాగునీరు సకాలంలో అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్రి సంధ్యా సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తుల కోసం తాళ్లూరి కుటుంబం సేవా సంకల్పం..

**– తండ్రి ఆశయాలే తనకు మార్గదర్శకం: గంగాధర్..**

**– భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా గంగమ్మ తల్లి జాతర..**

**డోర్నకల్, జూన్ 1(వార్త పత్రిక ) :**డోర్నకల్ మండలంలోని ఉయ్యాలవాడ క్రాస్‌రోడ్ వద్ద స్వర్గీయ తాళ్లూరి బాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో తాళ్లూరి గంగాధర్ దాహార్తుల కోసం మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. డోర్నకల్–మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండటంతో వారి దాహం తీర్చాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 200 అడుగుల లోతులో బోరు ఏర్పాటు చేసి 24 గంటల పాటు నీరు అందే విధంగా ట్యాంకు నిర్మించారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ, తండ్రి ఆశయాలను ఎప్పటికీ మరచిపోనని ఆయన వెన్నంటి నిలిచిన గ్రామాలను గుండెల్లో పెట్టుకుని సేవ చేస్తానని చెప్పారు. అదే ఆయన ఆత్మకు నిజమైన శాంతి అని పేర్కొన్నారు.సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెందులో లేదన్నారు. కష్టం వచ్చినప్పుడు పెద్దన్నలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తదనంతరంఉయ్యాలవాడలో రెండు రోజులుగా జరుగుతున్న గంగమ్మ తల్లి జాతర వైభవంగా ముగిసింది.



వీరబోనాలతో,గజ్జల లాగుల చెప్పులతో దరువుల మధ్య 2 కిలోమీటర్ల మేర ప్రదర్శనగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ వేడుకల్లో నున్న రమణ, తాళ్లూరి రామయ్య,సర్పంచ్ రాయల వెంకటేశ్వ రావు,యల్లవుల హరికృష్ణ,యడమకంటి రవి,నున్న జగన్,వంశీ,మూగల నరేష్,సురేష్,అభిచౌదరి,వంకలపాటి రామారావు, నజీర్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ప్రజలంతా ఆయురారోగ్యాలు, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ఆకాంక్షించారు.

# పస్రా గ్రామపంచాయతీ రైతులకు శుభవార్త సొంత ఊర్లోనే పశువుల సంత

**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :**రైతుకు పశువులే ప్రాణాధారం. వ్యవసాయ పనులకు, పాడి పరిశ్రమకు జీవనాధారమైన పశువుల కొనుగోలు, అమ్మకాల కోసం మన ప్రాంత రైతులు ఎన్నో ఏళ్లుగా పడరాని పాట్లు పడుతున్నారు. అయితే, పస్రా గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు, పశువుల పెంపకందారులకు ఒక అద్భుతమైన శుభవార్త అందింది. మన గ్రామస్తుల చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తూ పస్రాలో నూతనంగా పశువుల సంతను ఏర్పాటు చేశారు.గతంలో మన పస్రా గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు తమ పశువులను అమ్ముకోవాలన్నా, లేదా కొత్త వాటిని కొనుగోలు చేయాలన్నా పక్కన ఉన్న జంగాలపల్లి, మల్లంపల్లి లేదా కొమ్మాల వంటి సుదూర ప్రాంతాల్లోని సంతలకు వెళ్లాల్సి వచ్చేది. దీనివల్ల రైతులకు సమయం వృధా అవ్వడమే కాకుండా, పశువులను అంత దూరం తరలించడానికి రవాణా ఖర్చులు భారం అయ్యేవి. ఎండనక, వాననక దూర ప్రాంతాలకు వెళ్లి పశువుల వ్యాపారం చేసుకోవడం రైతులకు ఎంతో శ్రమతో కూడుకున్న పనిగా



ఉండేది.రైతుల ఈసుదీర్ఘ కాలపు ఇబ్బందులను, వారి అవసరాలను గుర్తించిన మన గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పాలక మండలితో కలిసి చర్చించి, మన పస్రా గ్రామపంచాయతీలోనే సొంతంగా పశువుల సంతను తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. సర్పంచ్ మరియు పాలక మండలి దూరదృష్టి, పట్టుదల కారణంగానే ఈరోజు మన ఊరిలోనే పశువుల సంత రూపుదిద్దుకుంది. ఇది మన గ్రామ చరిత్రలోనే ఒక గొప్ప శుభ పరిణామం.రైతులకు అన్ని విధాలా అనుకూలంగా ఉండేలా, మన పస్రా గ్రామపంచాయతీ పరిధిలోని దెయ్యాల వాగు -- బతుకమ్మ ఆడే స్థలం వద్ద ఈ పశువుల సంతను ఏర్పాటు చేయడం జరిగింది. విశాలమైన ఈ స్థలం పశువుల రాకపోకలకు, వ్యాపారుల వసతులకు ఎంతో అనువుగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపుసొంత ఊర్లోనే సంత ఏర్పాటు కావడం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, దళారీల దోపిడీ లేకుండా నేరుగా పశువుల కొనుగోలు, అమ్మకాలు సాగించే వీలు కలుగుతుంది. కాబట్టి, పస్రా మరియు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ సువర్ణ అవకాశాన్ని, నూతన పశువుల సంతను పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని పస్రా గ్రామపంచాయతీ పాలక మండలి సగర్వంగా కోరుతోంది.
మన సంత -- మన రైతు ప్రగతి

# ముత్యాలమ్మ కుంటకు బందోబస్తు కల్పించాలి:అధికారులకు మత్స్యకారుల వినతి



**వార్తాపత్రిక:టేకులపల్లి,జూన్ 1(ప్రతినిధి: బోడ.శ్రీకాంత్) :**మండల పరిధిలోని ముత్యాలమ్మ కుంటలో అనధికారిక చేపల వేటను అరికట్టడానికి రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం మత్స్యకారులు స్థానిక అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.ఈ నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు ముత్యాలమ్మ కుంట వద్ద బందోబస్తు నిర్వహించాల్సిందిగా జిల్లా మత్స్యశాఖ అధికారి...స్థానిక ఎస్ హెచ్ ఓ కి లేఖ రాశారు.ఈ లేఖ ప్రతులను మత్స్యకారులు టేకులపల్లి తహసీల్దార్‌కు,బేతంపూడి గ్రామ సర్పంచ్‌కు అందజేసి పరిస్థితిని వివరించారు.ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ..గత ఏడాది కుంటలో వేసిన చేప పిల్లలు భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయాయని తెలిపారు.ఆ తర్వాత ఆలస్యంగా చేప పిల్లలను వదలడం వల్ల అవి ఇంకా పూర్తిగా ఎదగలేదని,అందుకే ఈ సంవత్సరం తాము ఇంకా చేపల పట్టుబడి (వేట)ప్రారంభించలేదని వివరించారు.ఈ తరుణంలో సొసైటీకి చెందని వ్యక్తులు ఎవరూ అనధికారికంగా చేపలు పట్టకుండా ముత్యాలమ్మ కుంట వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం సభ్యులు సీతారాములు, లకపతి,రామోజీ,లచ్చిరాం,రాజు,బద్దు,బాల్య,శ్యాంలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల గృహాల్లో నూతన వెలుగులు:ఎమ్మెల్యే కోరం కనకయ్య

**-టేకులపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన**

**-లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాల రిబ్బన్ కటింగ్,దంపతులకు సన్మానం**

**తెలంగాణ వాణి:టేకులపల్లి,జూన్1(ప్రతినిధి:బోడ.శ్రీకాంత్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వారోత్సవాలలో భాగంగా సోమవారం టేకులపల్లి మండలంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించారు.మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమాలు పండగ వాతావరణంలో జరిగాయి.ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య టేకులపల్లి,గోల్యతండా,9వ మైల్ తండా, బేతంపూడి,రోళ్లపాడు గ్రామ పంచాయతీలను సందర్శించారు.ఆయా



గ్రామాల్లో నిర్మించిన నూతన ఇళ్లను ఇంటి యజమానులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.గృహప్రవేశం చేసిన లబ్ధిదారులైన దంపతులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి,స్వీట్లు తినిపించి వారి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.అలాగే,మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి,గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానుందని ఆయన వెల్లడించారు.ఈ గృహప్రవేశాల మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్,కోరం సురేందర్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్,హౌసింగ్ ఏఈ గణేష్,కే ఓ సి యూనియన్ ప్రెసిడెంట్ ముచ్చా సుధాకర్ పాల్గొన్నారు.అలాగే సర్పంచులు బోడ. బాలు నాయక్, లకవత్ నాకా,బానోత్ చందర్ సింగ్,పూర్ణ,సుభాష్ చంద్ర బోస్,ఊకె సునీతలతో పాటు మండల నాయకులు ఈది గణేష్, పోశాలు,రెడ్యానాయక్, లక్ష్మయ్య,భద్రు,సర్దార్,రమేష్,దేవ్ సింగ్, ఈశ్వర్, సక్కో కుమార్,రాందాస్,లవకుమార్,శివాజీ మరియు స్థానిక ప్రజలు,లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం

**- చైర్ పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి**



**వార్త ప్రతిక :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం నాలుగో వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా నాలుగో వార్డ్ లో మాచర్ల దుర్గమ్మ మరియు బోయిన పద్మ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారు. నిరుపేదల ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రతి ఇంటికి 5 లక్షలు ఇస్తు పేదలకు ఆసరాగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ మెరుగు రాములు, మూడోవాడ్ కౌన్సిలర్ పొంగుతూ రాములు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు తదితరులు.పాల్గొన్నారు.

# రండి.ప్రభుత్వ కాలేజీల్లో చేరండి

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం ఆధ్యాపకుల ప్రచారం**
**- ప్రణాళికబద్ధంగా గ్రామాల్లో క్యాంపెయిన్**

**వార్త ప్రతిక :-తొర్రూరు:**ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను పెంచేందుకు లెక్చరర్లు నడుం బిగించారు. రెగ్యులర్ అధ్యాపకులతోపాటు, కాంట్రాక్ట్ అధ్యాపకులు సైతం కదం కలిపారు. రండి.ప్రభుత్వ కాలేజీల్లోనే చేరండి.అంటూ క్యాంపెయిన్ చేపట్టారు. తాజాగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు సైతం కార్యాచరణలోకి దిగాయి. నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన, డిజిటల్ తరగతులు, ఆధునిక ప్రయోగశాలలు మా కళాశాలలో ఉన్నాయంటూ.మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండంటూ ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్‌ను పెంచేందుకు సిబ్బంది వినూత్న కార్యక్రమం చేపట్టారు.తాజాగా తొర్రూరు మండలంలోని, సమీప మండలాలలోని పలు గ్రామాల్లో తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ముమ్మర ప్రచారం చేపట్టారు.విద్య సౌకర్యాలపై ప్రచారం.
పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న మెరుగైన వసతులపై అధ్యాపకులు తల్లిదండ్రులకు విద్యార్థులకు వివరిస్తున్నారు. ఉపకార వేతనాలు, ఉచిత పుస్తకాల అందజేత తదితర అంశాలపై వారికి అవగాహన కల్పిస్తు



న్నారు.ఇంగ్లీష్ మీడియంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. కళాశాలలో చదివేందుకు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్, అర్హులందరికీ ఉపకారవేతనాలను ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు.కళాశాలలో చదివే విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తూ ప్రతిభగల లెక్చరర్లతో విద్యను బోధించడం జరుగుతుంది. కళాశాలల్లో విద్యార్థుల కోసం పక్కాభవనాలు, ప్రయోగశాలలు, గ్రంధాలయం, క్రీడా మైదానం, ఎన్ఎస్ఎస్ వంటివి సౌకర్యాలున్నాయి.జిల్లాలో 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. గడిచిన ఏడాది ఫలితాల్లో మొదటి సంవత్సరంలో 51 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 65 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు. జిల్లాలో 8,152 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయగా ...8,055 మంది ఉత్తీర్ణత సాధించారు. మార్పులకు శ్రీకారంఇంటర్మీడియట్ విద్యలో ప్రభుత్వం సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ విద్యాసంవత్సరం నుంచి సిలబస్ లో మార్పు చేయడమేకాక విద్యార్థులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని అందించనున్నారు. దీంతో జిల్లాలోని ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులకు లబ్ధి జరగనుంది. ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసే ఉచిత పాఠ్యపుస్తకాలు కాలేజీలకు చేరాయి. కాగా ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి కొత్తగా ఏసీఈ(అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్) కొత్త కోర్సు ప్రారంభించనుంది.ఈ ఏడాది నుంచి అల్పాహారం, మధ్యాహ్న భోజనం.ఇన్నాళ్లు ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలవుతోంది. పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి ఉదయం అల్పాహారం సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే సమయాన జూనియర్ కాలేజీల విద్యార్థులకు సైతం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించనున్నారు. తద్వారా దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ఆకలి తీరుతుందని, చదువుపై శ్రద్ధ కనబరుస్తారని భావిస్తున్నారు.ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య: -మదార్ గౌడ్,డీఐఈఓ,మహబూబాబాద్.ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారు. ఉచిత విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు అందిస్తున్నాం. ఈ విద్యా సంవత్సరం నుంచి ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలు కానుంది. ప్రైవేట్ కాలేజీల్లో చేరి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ కళాశాలల్లో చేరి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి.

# వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచే సోంపు గింజల పానీయం ఇది.. ఎలా తయారు చేయాలి, ఏమేం లాభాలు కలుగుతాయి..?



వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచే సంప్రదాయ పానీయాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. రోజ్ శర్బత్, ఖస్ శర్బత్, ఆమ్ పన్నా, బేల్ శర్బత్ వంటి పానీయాలు ఇప్పటికే చాలామందికి సుపరిచితమే. అయితే సోంపుతో తయారుచేసే సోంపు శర్బత్ కూడా వేసవిలో శరీరానికి చల్లదనాన్ని అందించే అద్భుతమైన పానీయం. సువాసనతోపాటు జీర్ణక్రియకు మేలు చేసే ఈ శర్బత్ ను తక్కువ పదార్థాలతో ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. ఇంట్లోనే సులభంగా సోంపు శర్బత్ ను ఎలా తయారు చేసుకోవాలి.. అలాగే దీనిని తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి అన్న వివరాలను న్యూట్రిషనిస్టులు తెలియజేస్తున్నారు.వేడిని తగ్గించడంతోపాటు అనేక లాభాలు..సోంపు శర్బత్‌ను ప్రధానంగా సోంపు గింజలు, మసాలా దినుసులు, తీపి పదార్థం, చల్లటి నీటితో తయారు చేస్తారు. దీనికి అదనంగా సబ్జా గింజలను కలపడం వల్ల రుచి మరింత పెరగడంతోపాటు శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. వేడి రోజుల్లో దాహాన్ని తీర్చే ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఇది ఉపయోగపడుతుంది. సోంపు శర్బత్‌లో ఉండే సోంపు గింజలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడతాయి. అలాగే నోటి దుర్వాసనను తగ్గించడంలో కూడా సహకరిస్తాయి. శరీరానికి తగినంత హైడ్రేషన్ అందించడం వల్ల వేసవి కాలంలో అలసటను తగ్గించి తాజాగా ఉండేలా చేస్తుంది.తయారీ ఇలా..ఈ శర్బత్ తయారీకి ముందుగా సబ్జా గింజలను 10 నుంచి 15 నిమిషాల పాటు నీటిలో నానబెట్టాలి. అవి బాగా విస్తరించాక పక్కన పెట్టాలి. మరోవైపు సోంపు, నల్ల ఉప్పు, మిరియాలు, యాలకులు, తీపి పదార్థాన్ని కలిపి మెత్తని పొడిలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జల్లించి గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకోవచ్చు. శర్బత్ తయారు చేసేటప్పుడు ఒక గ్లాస్ చల్లటి నీటిలో రెండు టీ స్పూన్ల సోంపు మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. అనంతరం నానబెట్టిన సబ్జా గింజలను జోడించి చల్లగా వడ్డించాలి. అవసరమైతే కొద్దిగా నిమ్మరసం కూడా కలిపి రుచిని మరింత పెంచుకోవచ్చు. సోంపు శర్బత్ ప్రీమిక్స్‌ను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేస్తే రెండు నుంచి మూడు వారాల వరకు తాజాగా ఉంటుంది. తేమ తగలకుండా పొడి చెంచాతో మాత్రమే తీసుకోవడం మంచిది. వేసవి కాలంలో ఫ్రిజ్‌లో ఉంచితే మరింత కాలం తాజాగా ఉంటుంది.వీటిని కూడా కలపవచ్చు..తీపి కోసం మాంక్ ఫ్రూట్‌కు బదులుగా తేనె, బెల్లం, స్టీవియా లేదా సాధారణ చక్కెరను కూడా ఉపయోగించవచ్చు. బెల్లం ఉపయోగిస్తే ప్రత్యేకమైన రుచి వస్తుంది. తక్కువ కేలరీలు కోరుకునేవారు స్టీవియాను ఎంపిక చేసుకోవచ్చు. వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా తీపి పరిమాణాన్ని సర్దుబాటు చేసుకోవచ్చు. వేసవి ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు, శరీరాన్ని చల్లగా ఉంచేందుకు, జీర్ణక్రియను మెరుగుపరచేందుకు సోంపు శర్బత్ చక్కని ఎంపిక అని చెప్పవచ్చు. తక్కువ సమయంలో తయారయ్యే ఈ సంప్రదాయ పానీయం వేడి రోజుల్లో శరీరానికి తక్షణ సేదను అందిస్తుంది.

# ఆల్కలైన్ వాటర్ వల్ల నిజంగానే మన శరీరానికి మేలు జరుగుతుందా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?

ఇటీవలి కాలంలో ఆల్కలైన్ వాటర్‌కు ప్రజాదరణ పెరుగుతోంది. సాధారణ తాగునీటితో పోలిస్తే అధిక జూం స్థాయిని కలిగి ఉండే ఈ నీరు శరీరానికి మెరుగైన హైడ్రేషన్ అందిస్తుందని, ఆమ్లత్వాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన పరిశోధనలు కొన్ని ప్రయోజనాలను సూచిస్తూనే, కొన్ని ప్రమాదాలు, దుష్ప్రభావాల గురించి కూడా హెచ్చరిస్తున్నాయి. అందువల్ల ఆల్కలైన్ వాటర్‌ను రోజూ తీసుకునే ముందు దాని గురించి పూర్తిగా తెలుసుకోవడం అవసరం. ఆల్కలైన్ వాటర్‌ను సాధారణంగా ఎలక్ట్రాలసిస్ ప్రక్రియ ద్వారా తయారు చేస్తారు. ఈ ప్రక్రియ వల్ల నీటి జూం స్థాయి 8 నుంచి 9 మధ్యకు పెరుగుతుంది. సాధారణ తాగునీటి జూం 7గా ఉంటుంది. జూం అనేది ఒక పదార్థం ఎంత ఆమ్లత్వం లేదా క్షారత్వం కలిగి ఉందో సూచించే ప్రమాణం. ఆల్కలైన్ వాటర్‌లో కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవే దాని క్షార స్వభావానికి కారణమవుతాయి.
జీర్ణాశయంలోని ఆమ్లంపై ప్రభావం..?ఆల్కలైన్ వాటర్ గురించి ఉన్న ప్రధాన అభిప్రాయం ఏమిటంటే ఇది జీర్ణాశయంలోని ఆమ్లాన్ని తటస్థీకరిస్తుందనేది. అయితే పరిశోధనలు దీనిని పూర్తిగా సమర్థించడం లేదు. ఇది నేరుగా జీర్ణాశయ ఆమ్లంపై ప్రభావం చూపకపోయినా, శరీరంలోని మొత్తం ఆమ్ల-క్షార సమతుల్యతను కొంతవరకు మెరుగుపరచడంలో సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అలాగే సాధారణ తాగునీటితో పోలిస్తే ఇందులో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. శారీరకంగా చురుకుగా ఉండే వ్యక్తులు, ముఖ్యంగా క్రీడాకారులు ఆల్కలైన్ వాటర్ వల్ల ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అధిక శారీరక శ్రమ చేసే సమయంలో శరీరంలోని ద్రవ సమతుల్యతను కాపాడడంలో ఇది కొంత సహాయపడుతుంది. అయితే సాధారణంగా ఎక్కువగా వ్యాయామం చేయని వ్యక్తులకు ఇది ప్రత్యేక ప్రయోజనాలు అందిస్తుందని చెప్పడానికి తగిన ఆధారాలు ప్రస్తుతం లేవని నిపుణులు చెబుతున్నారు.ఫలితాలు భిన్నంగా ఉంటాయి..హైడ్రేషన్ పరంగా చూస్తే, ఆల్కలైన్



వాటర్‌లోని ఖనిజాలు, క్షార స్వభావం కొందరిలో శరీరానికి నీటిని మెరుగ్గా అందించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా అధిక తీవ్రతతో వ్యాయామం చేసే క్రీడాకారులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే ప్రతి వ్యక్తి శరీర నిర్మాణం, ఆరోగ్య పరిస్థితి వేర్వేరుగా ఉండటంతో ఫలితాలు కూడా భిన్నంగా ఉంటాయి. ఆమ్లత్వం లేదా యాసిడ్ రిఫ్లక్స్ సమస్యల విషయంలో ఆల్కలైన్ వాటర్ ప్రభావంపై ఇంకా స్పష్టమైన ఆధారాలు లేవు. శరీరంలోని మొత్తం ఆమ్లత్వాన్ని తగ్గించడంలో ఇది కొంతవరకు సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నప్పటికీ, జీర్ణాశయంలోని ఆమ్లాన్ని నేరుగా తగ్గిస్తుందని నిరూపితం కాలేదు. సున్నితమైన జీర్ణవ్యవస్థ కలిగినవారిలో కొన్ని సందర్భాల్లో సమస్యలు మరింత పెరిగే అవకాశం కూడా ఉంటుంది. ఆల్కలైన్ వాటర్ వల్ల కలిగే ప్రయోజనాల్లో మెరుగైన హైడ్రేషన్, శారీరక శ్రమ అనంతరం శరీర పునరుద్ధరణకు మద్దతు, అప్పుడప్పుడు కనిపించే యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలను తగ్గించే అవకాశం వంటి అంశాలు ఉన్నాయి. అయితే వీటిపై ఇప్పటివరకు జరిగిన పరిశోధనలు పరిమిత స్థాయిలోనే ఉన్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలను నిర్ధారించడానికి మరిన్ని అధ్యయనాలు అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు.సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి..ఇక దుష్ప్రభావాల విషయానికి వస్తే, ఆల్కలైన్ వాటర్ ను అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు అవసరమైన పొట్టలోని ఆమ్లం పనితీరు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారిలో శరీరం ఈ నీటిలోని అదనపు ఖనిజాలను సమర్థవంతంగా ప్రాసెస్ చేయలేదు. ఫలితంగా ఖనిజాల అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంటుంది. అధిక మోతాదులో ఆల్కలైన్ వాటర్ ను తీసుకుంటే అలసట, బలహీనత, నడవడంలో ఇబ్బంది, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా లేకుండా దీన్ని ఉపయోగించకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్నవారు, కొన్ని ప్రత్యేక మందులు వాడుతున్నవారు, పిల్లలు, వృద్ధులు ఆల్కలైన్ వాటర్ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

## భూకబ్జాలే లక్ష్యంగా...

# అబ్దుల్లా ఖాన్ ఆగడాలు....!



మీ





‘ గత 6 సం॥లుగా ఒకే సర్వే నెం., ఒకే ప్రాంతంలో తిష్టవేసి ఆ ప్రాంతంలోని నిజమైన భూ యజమానులపై దౌరజన్యాలు చేస్తూ, వారి ప్రహరి గోడలను, రూంలను మరియు వారి ఆస్తులను దోచుకుంటూ నిరంతరంగా భూ ఆక్రమాలకు పాలు పడుతూ...

పోలీసు ట్రైనింగ్ కళాశాల ఫార్మసి విభాగంలో పనిచేసిన ఖాన్ తనకు రెవెన్యూ, మునిసిపాలిటీ, విద్యుత్ మరియు కెనాల్ డిపార్టుమెంటులలో తనవాళ్లు వున్నారన్న ధీమతోపాటు ఆయన తన భాయి సాబ్ రాజకీయ నాయకుడిగా చెలామని అవుతూ నిత్యం సపోర్టు చేస్తున్నాడని ప్రచారం చేస్తూ, భూమాఫియాగా మారిన వైనం..

‘ సుమారు 45 సం॥ల క్రితం స్వర్గీయ కూసం సమయ్యగారు ములుగు రోడ్ ప్రాంతంలోని మట్టెవాడ శివారు (కాకతీయ కాలువ ప్రక్కన) సర్వేనెం, 42లో గల భూమిని ప్లాట్లుగా మరియు ఓపెన్ భూమిని కొనుగోలు చేసుకొన్నారు. అట్టి ప్లాట్లు, భూమిని తన భార్య శ్రీమతి కూసం విజయలక్ష్మి, కూసం సారంగపాణి, కూసం లక్ష్మీతో పాటు తన ఇతర కుటుంబీకులకు ఆస్తిని పంచి ఇచ్చారు. ఇట్టి భూముల పై కొద్ది కాలంగా ఖాన్ గ్యాంగ్ కన్నేసి భూ ఆక్రమణ చేసుకోవాలని నిజమైన యజమానుల ఆస్తులను ధ్వస్వం చేస్తు వస్తున్నాడు.

15 సం॥లుగా టేకు చెట్ల వనం, వేప చెట్లు ఇతర పండ్ల చెట్లను కూసం సారంగపాణి పెంచుతూ సంరక్షిస్తున్నారు.

‘ కూసం కుటుంబీకుల ఆస్తులపై కన్నేసిన ఖాన్ పలుమార్లు భాగంగా ఇటీవల ప్రహారి గోడను, రూంలు, మరియు ఆస్తులు, విలువైన సామానులను దోపిడి చేస్తూ ఆగడాలు చేస్తూ రోజు రోజుకు దుండగుడి విద్వాంసాలు పెచ్చు మీరాయి...

‘ గడిచిన పది రోజులోనే మూడు సార్లు ప్లాట్లలోని టేకు





ప్లాట్లను, భూములను అతి తక్కువధరకే ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ తనకు సంబంధించిన ఎంఆర్ఓ కొనుగోలు చేయగలడని చెప్తూ ఇట్టి మీ ఆస్తులను నేను చెప్పిన వ్యక్తికి అమ్మకపోతే విధ్వసం సృష్టిస్తానని చెబుతూ మరియు బయ బ్రాంతూలకు గురి చేస్తున్నడు అందులో

వనాన్ని టేకు, వేప చెట్లు, ఇతర పండ్ల చెట్లు తగుల బెట్టగా మూడు పర్యాయాలు అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆరిపారు. పారిశ్రామిక వ్యర్థాలు (టైర్ల లాంటివి) తగుల బెట్టడం వల్ల, వాతావరణ కాలుష్యం ఏర్పడి అట్టి ప్రమాదకరమైన పొగ వల్ల అక్కడే నివాసముంటున్న కూసం కుటుంబీకులు, వయోవృద్దులు మరియు పసిపిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నారు.

ములుగు రోడ్ (లోటస్ స్కూల్), 1, జూన్ : సుమారు 45 సం॥ల క్రితం స్వర్గీయ కూసం సమయ్యగారు ములుగు రోడ్ ప్రాంతంలోని మట్టెవాడ శివారు (కాకతీయ కాలువ ప్రక్కన) సర్వేనెం, 42లో గల భూమిని ప్లాట్లుగా మరియు ఓపెన్ భూమిని కొనుగోలు చేసుకొన్నారు. అట్టి ప్లాట్లు, భూమిని తన భార్య శ్రీమతి కూసం విజయలక్ష్మి, కూసం సారంగపాణి, కూసం లక్ష్మీతో పాటు తన ఇతర కుటుంబీకులకు ఆస్తిని వంచిఇచ్చారు. ఇట్టి భూముల పై కొద్ది కాలంగా ఖాన్ గ్యాంగ్ కన్నేసి భూ ఆక్రమణ చేసుకోవాలని నిజమైన యజమానుల ఆస్తులను ధ్వస్వం చేస్తు వస్తున్నారు. శుక్రవారం మరియు శనివారం సాయంత్రం అబ్దుల్లాఖాన్, కూసం కటుంబీకుల. ప్లాట్లలోకి చొరడి టేకు చెట్లు, వేప చెట్లకు నిప్పు అంటించగా అదేప్రాంతంలోని కూసం సారంగపాణి ఇంటి వద్ద వున్న వాచ్మెను ఖాన్ బెదిరించాడు. ఈ జరిగిన సంఘటనను వాచ్మెన్ కూసం సారంగపాణికి వివరించగా తాను వెంటనే 100కి ఫిర్యాదు చేయడంవల్ల పోలీసులు అగిగ్నమాపక సిబ్బందికి తెలియజేసి ముందుగా ఘటనాస్థలానికి చేరుకున్నారని వెనువెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్తో వచ్చి మంటను అదుపు చేశారని భారి నష్టం జరుగకుండా నివారించడంతో పాటు పక్కనే వున్న టేకు వనంను కాపాడుకోగలిగానని కూసం సారంగపాణి మీడియాకు తెలిజేశారు. ఈ విషయాన్ని పలుమార్లు అగ్నిమాపక డిపార్టుమెంటు, 100కి ఫిర్యాదు చేయడం జరిగిందని కూసం సారంగపాణి తెలిపారు. ఇలాంటి ప్రమాదకరమైన వరుస ఘటనలకు పాలు పడుతున్న అబ్దుల్లా ఖాన్ వల్ల తనకు ప్రాణహాణి వుందని మీడియాకు తెలియజేయడమైంది.

కూసం కుటుంబీకుల ఆస్తులపై నిత్యం ధ్వంసం చేస్తూ బెదిరింపులకు గురిచేస్తున్న అబ్దుల్లాఖాన్పై కూసం సారంగపాణి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ దుండగుడి దుశ్చర్యలు.. పారిశ్రామిక వ్యర్థాలతో పాత టైర్లు పాటు ఇతర ప్లాస్టిక వ్యర్థాలను కాల్చడం వల్ల వాతావర్ణ కాలుష్యాంతోపాటు అక్కడవున్న నివాసితులు అనారోగ్యభారిన పడుతున్నారని కూసం సారంగపాణి మీడియాకు తెలిపారు..

# ఈ ఏడాది రెండున్నర లక్షల మందితో యోగా లక్ష్యం



**అమరావతి, జూన్ 1:** వేల సంవత్సరాల భారతీయ సంస్కృతి, తత్వశాస్త్రం, యోగా ఎంతో ముఖ్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 'వన్ యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. గత సంవత్సరం 11వ యోగా దినోత్సవంలో భాగంగా నెలరోజుల పాటు నిర్వహించామని.. ఏపీలో రెండున్నర కోట్ల మందిని యోగాలో భాగస్వాములను చేశామని గుర్తుచేశారు. లక్షా 33 వేల స్థానాల్లో యోగాను వివిధ వర్గాలను భాగస్వాములను చేసినట్లు తెలిపారు. ఒకటిన్నర లక్షల ట్రైనర్ల సహకారంతో 10 లక్షల మందితో యోగా నిర్వహించామన్నారు. అనేక ప్రపంచ రికార్డులను సాధించామని.. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొన్నారని తెలిపారు. రెండు లక్షల మంది ఒకే చోట యోగా చేయడంతో అనేక అవార్డులు సొంతమయ్యాయని చెప్పుకొచ్చారు. ఏడాది జూన్ 7 నుంచి 21 వరకు15 రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. పొదుపు చర్యల్లో భాగంగా 30 రోజుల నుంచి 15 రోజులకు కుదించినట్లు తెలిపారు. జూన్ 21న ప్రధాన యోగా కార్యక్రమం వెస్టన్ బైపాస్ రోడ్డుపై నిర్వహించాలనే దానిపై ఆలోచిస్తామన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసులు, బీఆర్ అంబేద్కర్ కోనసీమలో రైతులు, కృష్ణా జిల్లాలో లారీ ఓనర్ల అసోషియేషన్ ద్వారా యోగా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేయాలని నిర్ణయించామన్నారు.

# తీర్మానాలు చేశాం ఆమోదం తెలపండిసీఈఓలపై జడ్పీ ఛైర్మన్ల ఒత్తిడి

**కృష్ణా జిల్లా:** కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా తయారైంది రాష్ట్రంలో జడ్పీ సీఈఓల పరిస్థితి. నాలుగు నెలల్లో పాలకవర్గాల పదవీకాలం ముగి యనుంది. దీంతో రూ.150 కోట్లతో కొత్త పనులకు సీఈఓలపై జడ్పీ ఛైర్మన్లు ఒత్తిడి తీసుకొస్తున్నారు. 'తీర్మానం చేశాం ఆమోదించండి' అంటూ పట్టుబడుతున్నారు. నిధుల లేమీతో దస్త్రాలను పక్కనపెట్టిన అధికారులు, అనుమతులకు అంగీకారం తెలిపేందుకు సతమతమవుతున్నారు..రాష్ట్రంలో జడ్పీ ఛైర్మన్ల పదవీకాలం మరో నాలుగు నెలలు ఉంది. దీంతో భారీగా కొత్త పనుల మంజూరుకు పలు జిల్లాల్లో అధికారులపై వీరు ఒత్తిడి పెంచుతున్నారు. పాలకవర్గం ఆమోదం తెలిపిన పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. మరోవైపు నిధుల లభ్యత అంతంత మాత్రంగా ఉండటంతో అధికారులు ఏమీతోచని స్థితిలో ఉన్నారుఉమ్మడి 13 జిల్లాల జడ్పీ ఛైర్మన్ల పదవీకాలం సెప్టెంబర్? వరకు ఉంది. దీంతో వెళ్లిపోయేముందు రూ.150



కోట్లకుపైగా సాధారణ నిధులతో కాలువలు, భవనాలు, రోడ్లు ఇతరత్రా పనులు చేపట్టేందుకు పలు జిల్లాల్లో ఛైర్మన్లు పాలకవర్గం నుంచి ఆమోదం తీసుకున్నారు. జిల్లాల్లో ఇప్పటికేరూ.450 కోట్లకు పైగా పనులు మంజూరు చేయగా ఇవి వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో సగానికి పైగా పనులు మరో రెండు, మూడు నెలల్లో పూర్తవుతాయి. ఇందుకు వీటికి బిల్లులు చెల్లించాలి. ఈ క్రమంలో మళ్లీ కొత్త పనులు మంజూరు చేయాలంటే అధికారులు భయపడుతున్నారు. ముఖ్యంగా ఈ సమస్య విజయనగరం, గుంటూరు, కర్నూలు, పశ్చిమగోదావరి తదితర జిల్లాల్లో ఉంది.: ప్రభుత్వం? ఆమోది ంచిన వార్షిక బడ్జెట్‌కు లోబడి పనులు మంజూరు చేయాలన్నది జిల్లా పరిషత్?లకు నిబం ధన. చాలా జిల్లాల్లో పన్నులు, పన్నేతర ఆదాయం జిల్లా పరిషత్?లకు కనిష్ఠంగా పదిహేను కోట్ల రూపాయల నుంచి గరిష్ఠంగా ఇరవై ఐదు కోట్ల వరకు వస్తోంది. నిధుల ఖర్చులో రోడ్లు, కాలువలు, ఇతర నిర్మాణాలకే పాలకవర్గాలు అధిక ప్రాధాన్యత ఇస్తుంటాయి. పదవీకాలం పూర్తి చేస్తున్నాయి. వీటికి పరిపాలన అనుమతులివ్వడం ద్వారా సీఈఓలు ఇరుకున పడే ప్రమాదం ఉంది.పశ్చిమగోదావరి జిల్లాలో రూ.8 కోట్ల అదనపు పనులకు అక్కడి సీఈఓపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇదే జిల్లాలో ఇప్పటికే మంజూరుచేసిన ఆరవై నాలుగు కోట్ల రూపాయల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. కర్నూలు జిల్లాలో కొత్తగా 138 పనులను రూ.4.50 కోట్లతో చేపట్టేందుకు పాలకవర్గం ప్రతిపాదిస్తోంది. గుంటూరు జిల్లాలో రూ.23 కోట్ల పనుల కోసం తీవ్రమైన ఒత్తిడి పెంచుతున్నారు. విజయనగరం జిల్లాలోనూ కొత్త పనులు ప్రతిపాదిస్తున్నారు.కృష్ణా జిల్లా సీఈఓది రూటే సేపరెట్?. నిధుల లభ్యత తక్కువగా ఉందని గతంలో పనులను పెండింగ్?లో పెట్టారు. కానీ ప్రస్తుత సీఈఓ బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే వీటికి అనుమతులు మంజూరు చేశారు. రూ.12.74 కోట్లతో 205 కాలువలు, రోడ్లు, ఇతరత్రా పనులకు జడ్పీ పాలకవర్గం చేసిన తీర్మానంపై గత జడ్పీ సీఈఓ అభ్యంతరం తెలిపి పక్కన పెట్టారు. నిధుల లభ్యత లేనందున అనుమతి సాధ్యం కాదన్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఈఓ అరుణ గతంలో నిలిపివేసిన 205 పనుల్లోంచి 167 పనులు రూ.11.13 కోట్లతో చేపట్టేందుకు అనుమతులిచ్చారు. సంవత్సంమైనా 38 పనులు పూర్తిగా ప్రారంభం కాలేదని, మిగిలిన 167 పనులు మొదలైనట్లు చూపించి ఇటీవల అనుమతులు ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పరిశీలించగా చాలా పనులు అసలు ప్రారంభం కాకపోవడం గమనార్హం.

# లాభాలు సంపాదించే పరిశ్రమలు పన్నులు చెల్లించకపోతే ఎలా:

**అమరావతి, జూన్ 1:** పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఉపము ఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల పన్నుల వసూళ్లపై అధికారులతో సమీక్షిస్తున్నారు. ప రిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి పన్ను వసూళ్లు ఎందుకు సరిగా ఉండటం లేదని అధికారులను అడిగారు. రాజధాని నుంచి ఉన్న తాధికారు లతో కలిసి పవన్ నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అధికారలు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. తమ ప్రాంతాల్లో పన్ను వసూళ్ల వివరాలను పంచుకున్నారు.పన్ను చెల్లించకపోవడంపై పవన్ ఆగ్రహం: పరిశ్రమలు, పంచాయతీలకు పన్ను చెల్లించ కపోవడంపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాలు సంపాదించే పరిశ్రమలు పన్నులు చెల్లించకపోతే ఎలాగని అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు కట్టకపోవడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆంధ్రా పేపర్ మిల్స్ రూ.19 కోట్లు బకాయిలు పెట్టిందని గుర్తు చేశారు. విద్యా సంస్థలు కూడా భారీగా పన్ను బకాయి లున్నాయన్నారు.



రాష్ట్రంలో పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయని వివరించారు.పన్నుల వసూళ్లలో అధికారులకు దిశానిర్దేశం: పన్నులు చెల్లించని కారణంగా ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు కూడా ఇబ్బందులు తలెత్తాయన్నారు. పేదలు, కులవృత్తులవారు, చిరుద్యోగులు కూడా పన్నులు చెల్లిస్తున్నారన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు పన్నులు కట్టని విషయం ప్రజలకు తెలియదన్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా పన్నుల విషయంలో ముందుకెళ్లాలని అధికారులకు పవన్ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై సీఎంతో పాటు మంత్రివర్గంతోనూ మాట్లాడతానని పవన్ అధికారులతో చెప్పారు. పల్స్ సర్వే తరహాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్నుల వసూళ్ల కార్యాచరణ చేపట్టాలని అధికార యంత్రాంగానికి ఈ సందర్భంగా పవన్ దిశానిర్దేశం చేశారు. దేశంలో ఏపీ స్థానం ఎక్కడంటే? : ఈ ఏడాది ప్రకటించిన జాతీయ పంచాయతీ అవార్డుల్లో ఏపీ అత్యుత్తమ పనితీరు కనబరిచింది. మొత్తం ఆరు అవార్డులు సాధించిన కర్ణాటక రాష్ట్రం దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఐదు అవార్డులు సాధించిన ఆంధ్రప్రదేశ్ రెండో స్థానాన్ని దక్కించుకుంది. అలాగే, ఒడిశా రాష్ట్రం కూడా ఐదు అవార్డు లతో ఏపీతో పాటు సంయుక్తంగా రెండో స్థానా న్ని పంచుకుంది. జూన్ 3న దిల్లీలో వేడుక : దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పురస్కార్ కింద దేశవ్యాప్తంగా మొత్తం 34 గ్రామ పంచాయతీలకు కేంద్రం ర్యాంకులు ఇచ్చింది. వీటికి రూ. 25 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నగదు బహుమతులు అందుతాయి. అలాగే, నానాజీ దేశ్‌ముఖ్ పురస్కార్ కింద దేశవ్యాప్తంగా 8 బ్లాక్ పంచాయతీలను ఎంపిక చేసి, రూ.50 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు నగదు ఇవ్వనున్నారు. ఈ జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని వచ్చే నెల (జూన్) 3వ తేదీన దేశ రాజధాని దిల్లీలో అట్టహాసంగా నిర్వహించనున్నారు. అవార్డులు సాధించిన పల్లెల పురస్కారాలను అందుకోనున్నారు. ఈ ఘనత సాధించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పెన్షన్ల కోసం రికార్డు స్థాయిలో నిధుల విడుదల



**విజయనగరం, జూన్ 1:** ఏపీ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండలం గింజేరులో కూటమి నాయకులతో కలిసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 62,34,445 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జూన్ నెలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు రూ.2728 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు చెప్పారు.కొత్తగా జూన్ నుంచి 5606 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఈ లబ్ధిదారులకు ప్రత్యేకంగా రూ.2.24 కోట్లు విడుదల చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పెన్షన్ల కోసం రికార్డు స్థాయిలో రూ.65 886.57 కోట్లు విడుదల చేశామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రితో పాటు పెన్షన్ల పంపిణీలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకురాలు బగ్గు అర్చన పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాలో హోం మంత్రి అనిత పర్యటన.




**అనకాపల్లి జిల్లా, జూన్ 1:** పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటన కొనసాగుతోంది. (సోమవారం) ఉదయం సత్యవరం గ్రామానికి చేరుకున్న హోం మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. సత్యవరం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అనిత పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. శ్రీరాంపురం గ్రామంలో బొడ్డపాటి వీరాస్వామి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారుఅనంతరం ఇటీవల కాలంలో అకాల వర్షాలకు మరణించిన అంట్లకోట గ్రామానికి చెందిన ఎరకయ్య, శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.

# ఎయిర్‌ట్రంక్ సీఈవోతో మంత్రి లోకేశ్ భేటీ ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం

**విశాఖ:** ప్రపంచవ్యాప్తంగా హైపర్‌స్కేల్ డేటా సెంటర్లను నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ ఎయిర్‌ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ముంబైలో సమావేశమయ్యారు. ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, జపాన్, మలేషియా, హాంకాంగ్, సింగపూర్‌లలో భారీ డేటా సెంటర్లను ఎయిర్‌ట్రంక్ నిర్వహిస్తోంది.ఏఐ హబ్‌గా విశాఖ ఎదుగుదల: ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ 'ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ వేగంగా ఆవిర్భవిస్తోందన్నారు. గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ వంటి ప్రధాన ప్రాజెక్టులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలమైన విశాఖపట్నం డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని వివరించారు. విశాఖ నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను నెలకొల్పాలన్నది



కూటమి ప్రభుత్వ లక్ష్యమని లేకేశ్ స్పష్టం చేశారు. మల్టీ-గిగావాట్ ఏఐ మౌలిక వసతులు, సంపూర్ణ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై దృష్టి పెట్టామని వివరించారు.విశాఖలో క్యాంపస్‌కు ఆహ్వానం: ఎయిర్‌ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ కోరారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు విశాఖలో ఉన్నాయన్నారు. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఏపీలో ఎయిర్‌ట్రంక్ పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేశ్? విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాల పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, ఏఐ-హైపర్‌స్కేల్ మౌలిక వసతులు, ఏపీని ప్రాధాన్య గమ్యస్థానంగా నిలపడంపై చర్చించారు. ప్రతిపాదనలు పరిశీలిస్తాం: దీనిపై స్పందించిన రాబిన్ ఖుదా ఎయిర్‌ట్రంక్ ఇండియా ప్రణాళికలు, మినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను స్వాధీనం చేసుకున్న తర్వాత దాని ఏకీకరణ, భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు, విస్తరణ రోడ్‌మ్యాప్, కీలక కస్టమర్ల సేవలు, హైపర్‌స్కేలర్ అవసరాలపై వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# ఉత్తరాంధ్రకు మహర్దశ – ఇచ్ఛాపురంలో జోన్ బోర్డు ఆవిష్కరించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

**విశాఖపట్నం :** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇచ్ఛాపురం సమీపంలోని ఏ.ఎస్.పేట రైల్వే ట్రాక్ వద్ద కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జోన్ బోర్డును ఆవిష్కరించారు. కొబ్బరికాయ కొట్టి, జోన్ ప్రారంభానికి గుర్తుగా మొక్క నాటి శుభారంభం చేశారు.ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఊతం: విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా ఏర్పాటైన ఇది దేశంలో 18వ రైల్వే జోన్. దీంతో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న విశాఖ రైల్వే జోన్ కల సాకారమైంది. 2026 మే 4న జోన్ చట్టబద్ధతపై గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. భారత రైల్వే వ్యవస్థలోనే అత్యంత కీలక, వ్యూహాత్మక జోన్‌గా దీన్ని పరిగణిస్తున్నారు. ఈ జోన్ ద్వారా రూ. లక్షా 6 వేల కోట్ల విలువైన మౌలిక వసతులు సమకూరనున్నాయి. అనంతరం ఇచ్ఛాపురం స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు.ఉత్తరాంధ్ర




ప్రజల చిరకాల కోరిక రైల్వే జోన్ నేడు నెరవేరింది. ఎన్నో పోరాటాల ఫలితమే ఈ దక్షిణ కోస్తా రైల్వే జోన్. దీనివల్ల రోజూ ప్రయాణించే లక్షల మంది ప్రజలకు లబ్ధి కలుగుతుంది. రైల్వే అభివృద్ధి చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని నమ్మి పార్లమెంటులో నిరంతరం మాట్లాడాను' అని తెలిపారు. 'ఇచ్ఛాపురం బ్రిడ్జి సమస్యకు కూటమి ప్రభుత్వంలోనే పరిష్కారం లభిస్తుంది. బ్రిడ్జితో పాటు అండర్ బ్రిడ్జిపైనా దృష్టి సారిస్తాం. ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.12 కోట్లు కేటాయించాం. ఇచ్ఛాపురం అంటే ఇక మూలన ఉండేది కాదు రాష్ట్రానికి ముఖద్వారం కాబోతోంది. జోన్ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ధన్యవాదాలు' అని మంత్రి పేర్కొన్నారు.'నేను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సరికొత్త సౌత్?కోస్ట్? రైల్వేజోన్ సాధించడం నాకెంతో సంతోషంగా ఉంది. ఇందంతా పలాస వరకే పరిమితమైపోతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిసి, కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడాను. ఇచ్ఛాపురం నుంచి పలాస వరకు ఉన్న ఏడు ప్రధానమైన స్టేషన్లను సౌత్?కోస్ట్ విశాఖపట్నం డివిజన్?లో కలిపాం. ఏప్రిల్? 2న దీనికి సంబంధించిన కొత్త సర్క్యులర్? ఆర్డర్? కూడా విడుదల చేశాం.' – రామ్మోహన్‌నాయుడు, కేంద్రమంత్రి

# పింఛన్లను రూ.4వేలకు పెంచిన ఘనత చంద్రబాబుదే

**కృష్ణా జిల్లా:** ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్లను రూ.4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. 2024 ఎన్నికల హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగంగా పింఛన్లను రూ.4 వేలకు పెంచారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నగదు అందిస్తూ వృద్ధులకు సీఎం చంద్రబాబు తోడుగా ఉంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 64 లక్షల మందికి పైగా పింఛన్లు అందుకుంటున్నారని ఎమ్మెల్సీ అనురాధ తెలిపారు.కృష్ణా జిల్లా పోరంకి సుగాలి కాలనీలో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి లబ్ధిదారులకు వృద్ధాప్య పింఛన్లను ఎమ్మెల్సీ అనురాధ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీలోని వృద్ధులను ఆమె ఆప్యాయంగా పలకరించారు. ఏపీలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని వారికి వివరించారు. పెన్షన్ల పంపిణీ సమయంలో గత ప్రభుత్వంపై ఎమ్మెల్సీ విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెంచడానికి గొడ్డలి పార్టీ ఐదేళ్ల సమయం



తీసుకుందని ఎద్దేవా చేశారు. వృద్ధులను పట్టించుకునే అలవాటు ఆ పార్టీకి లేదని విమర్శించారు.ఏపీ బడ్జెట్ అనుకూలించకపోయినా సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పెన్షన్‌ను రూ.4 వేలు చేశారని ఎమ్మెల్సీ ప్రశంసించారు. అలాగే వికలాంగులకు రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో ఏపీ అభివృద్ధి వైపు పయనిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా పెనమలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న బోడె ప్రసాద్‌ను ఎమ్మెల్సీ అనురాధ అభినందించారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111